# యాజ్ఞవల్క్యోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

## ఉపోద్ఘాతము :

ఇతనొక ప్రసిద్ధుడైన మహర్షి. ఇతని కృషివలన అంతకు ముందు ప్రపంచానికి తెలియకుండా మరుగునపడి ఉన్న వేదశాఖలు లోకానికి తెలిసాయి. నాలుగు వేదాలలో నేటికి అనేక శాఖలు అధ్యయనం చేసేవారు లేక లోపించిపోగా కేవలం నూటికి పదిశాతం వేదశాఖలు మాత్రమే మిగిలి ఉన్నాయి. వాటిలో శుక్లయజుర్వేదం కూడా ఒకటి. రెండవది కృష్ణయజుర్వేదం. ఆ క్రమంగా నేటికి కొన్ని వేదశాఖలు నిలిచి ఉన్నాయంటే అందులో యాజ్ఞవల్క్యమహర్షి కృషి, కృప ఎంతో ఉన్నట్టు మనం గ్రహించాలి. యజ్ఞవల్క్యుడనే ఋషికి ఇతను కుమారుడు కాబట్టి ఇతనికి యాజ్ఞవల్క్యుడు అనే పేరు స్థిరపడింది. ఐతే ఇతనికి మరో రెండు పేర్లుకూడా ఉన్నాయి. అవి దేవరాతుడు, బ్రహ్మరాతుడు. ఇతని భార్యలు కాత్యాయనీ, మైత్రేయి. వీరిద్దరు కూడా అతనికి తగినట్లే ప్రసిద్ధులైన నాటి వేదవిదుషీమణులు. వీరు అనేక సభలలో నాటి పురుషులతో సమానంగా వేద వేదాంత చర్చలలో పాల్గొనేవారు. యాజ్ఞవల్క్యుడు వేదాలలోనే కాకుండా ధర్మశాస్త్రంలో కూడా దిట్టగా నిలిచాడు. ఇతను రాసిన "యాజ్ఞవల్క్యస్మృతి" అనే గ్రంథం బహుళ ప్రచారాన్ని పొందింది. వేదాధ్యయనంలోని మెళకువలను తెలిపే "యాజ్ఞవల్క్యశిక్ష" కూడా ఇతనిదే.

## యాజ్ఞవల్క్యుని ధర్మదీక్ష

తన పేరుతో ఒక ఉపనిషత్తు లోకంలో ఆస్తికులందరికి జ్ఞానాన్ని ఉపదేశిస్తోందంటే అటువంటి వ్యక్తి సామాన్యుడు కాక ఒక మహాపురుషుడే ఔతాడు. యాజ్ఞవల్క్యుడు కూడా ఆ జాబితాలోనివాడే. అతని ధర్మదీక్షాతత్పరతను తెలుసుకుని

అటుపిమ్మట అతని పేర ఉన్న ఈ ఉపనిషత్తు గురించి తెలుసుకుందాం. పూర్వం వేదమంతా ఏకరాశిగా ఉండి నాటివారిచేత అధ్యయనం చేయబడుతుండేది. ఐతే కాలం గడుస్తున్నకొద్దీ తరువాతి తరాలవారికి వారి స్థితి గతులనుబట్టి ధారణశక్తి కొరవడి ఒక్కరే వేదరాశినంతటినీ చదివి బుర్రలో పెట్టుకోవడం కష్టమౌతుందని గ్రహించి వేదవ్యాసభగవానుడు వేదములను అనేక శాఖలుగా విభజించి ఆయా వేదశాఖలను ప్రచారం చెయ్యమని వేరు వేరుగా శిష్యులైన ఆశ్వలాయనుడు మొదలైన మహర్షులను ఆదేశించారు. ఆ క్రమంలో యజుర్వేద ప్రచారబాధ్యత వైశంపాయనమహర్షికి అప్పజెప్పడం జరిగింది. అలా ఆయన వద్దకు యజుర్వేదశాఖలను చదవడానికి యాజ్ఞవల్క్యుడు వెళ్ళి భక్తి శ్రద్ధలతో అధ్యయనం చేసి ఉత్తమ శిష్యునిగా పేరుగాంచాడు. ఇదిలా ఉండగా ఆ రాజ్యాన్ని పాలించే సుప్రియుడనే రాజు వ్యాధిగ్రస్తుడై వైద్యం ఫలించక గురువు వైశంపాయనుడి వద్దకు వచ్చి ఉపాయాన్ని ఉపదేశించమని ప్రార్థిస్తాడు. వైశంపాయనుడు రాజు సుప్రియుడిని ఓదార్చి వైదికమైన అనుష్ఠానం చేసిరమ్మని యాజ్ఞవల్క్యుడిని ఆదేశిస్తాడు. అప్పుడు యాజ్ఞవల్క్యుడు రాజు చేసిన అకృత్యముల కారణం చేతనే అతనిని వ్యాధి పీడిస్తున్నదనీ, అదే అతనికి తగినదనీ, అతనికోసం నేను నా మంత్రశక్తిని వినియోగించలేనని తేల్చి చెబుతాడు.

## యాజ్ఞవల్క్యుని మంత్రశక్తి

అప్పుడు వైశంపాయనుడు మిగిలిన శిష్యులను రాజువద్దకు పంపి పూజలను చేయిస్తాడు. అవి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో వైశంపాయనుడు యాజ్ఞవల్క్యుడిని గట్టిగా ఆదేశిస్తాడు రాజుకోసం జపాదులను నిర్వహించమని. తప్పని పరిస్థితులలో రాజుగారి అంతఃపురంలో సదరు పూజాదులను నిర్వహించిన అతడు మంత్రజలాలను రాజుపై జల్లవలసిన సందర్భంలో రాజుపై కాక అక్కడున్న స్తంభంమీద జల్లుతాడు. వెంటనే ఆ స్తంభంనుండి చెట్టు మొలిచినట్టు పచ్చని చిగుళ్ళు మొలిచి కొమ్మలౌతాయి

అతని మంత్రశక్తి ప్రభావంచేత. విషయం తెలుసుకున్న గురువు వైశంపాయనుడు యాజ్యవల్క్యని కోప్పడతాడు. తనవద్ద నేర్చిన మంత్రరాశిని రాజు ఆరోగ్యం కోసం నీవు వినియోగించలేదు గనుక తాను ఉపదేశించిన యజుర్వేద శాఖలన్నింటినీ ఇచ్చి వేయమంటాడు. అప్పుడు యాజ్ఞవల్క్యుడు తను చదివిన వేదభాగాన్ని నిప్పులరూపంలో వాంతి చేసుకుంటాడు. వైశంపాయనుడు తక్కిన శిష్యులను పిలిచి తిత్తిరి పక్షులుగా మార్చి నిప్పులరూపంలో ఉన్న ఆ వేదభాగాన్ని సంగ్రహించమని ఆదేశిస్తాడు. వారు పక్షులరూపంలో ఆ వేదాన్ని గ్రహించి తిరిగి పూర్వరూపంలోకి మారిపోతారు. ఆవిధంగా వారివల్ల తిరిగి వెలుగులోకి వచ్చిన వేదానికి "తైత్తరీయశాఖ" అని పేరు స్థిరపడింది. ఆ చర్యతో యాజ్ఞవల్క్యుడు బాధపడి ఎలాగైనా తాను కోల్పోయిన విద్యను తిరిగి సంపాదించాలని సూర్యుడి గురించి తపస్సు చేయగా సూర్యుడు అశ్వరూపంలో యజ్ఞవల్క్యుడికి వేదాన్ని ఉపదేశిస్తాడు. ఆ వేదభాగానికి వాజసనేయశాఖ అని పేరు. "వాజి" అంటే గుర్రము. ఆ రూపంలో ఉన్న సూర్యుడి వల్ల వెలుగులోకి వచ్చిన శాఖ కనుక దానికి ఆ పేరు వచ్చింది. ఆవిధంగా యాజ్ఞవల్క్యుడు పట్టుదలతో వేదాన్ని లోకానికి అందించిన మహానుభావుడు.

## యాజ్ఞవల్క్యోపనిషత్తులోని విషయం

ఈ ఉపనిషత్తులో సన్యాసాశ్రమ లక్షణాలను యాజ్ఞవల్క్యమహర్షి జనక మహారాజుకి ఉపదేశిస్తున్నాడు. "బ్రహ్మచర్యం, గార్హస్థ్యం, వానప్రస్థం, సన్యాసం" అని మనిషి జీవితంలో నాలుగు దశలుంటాయి. వీటినే ఆశ్రమాలని కూడా అంటారు. ఒకదాని తరువాత మరొక ఆశ్రమాన్ని ఆయా ధర్మాలనూ పూర్తిచేస్తూ చివరికి నాలుగోదైన సన్యాసాశ్రమాన్ని స్వీకరించాలి. కొందరు సన్యాసమందు తీవ్రమైన ఆసక్తి కలిగినవారు నేరుగా బ్రహ్మచర్యం నుండి కానీ, గృహస్థాశ్రమం నుండి కానీ, వనములలో గడపవలసిన వానప్రస్థం అనే దశనుండి గానీ నేరుగా సన్యాసధర్మాలను

తెలుసుకుని ఆ దీక్షను తీసుకోవచ్చు. అందుకంటూ పూర్వరంగంగా కొన్ని పనులు, సంకల్పాలు చేసి సన్యాసాన్ని పొందాల్సి ఉంటుంది. ప్రాజాపత్యం, ఆగ్నేయం, త్రైధాతవీయం అనబడే యజ్ఞాలలో ఏదైనా ఒకదానిని ఆచరించి అందులో ఆజ్యంతో కూడిన హవిస్సులను ఆహుతి చెయ్యాలి. యజ్ఞం చివర "శిఖాం, యజ్ఞోపవీతం ఛిత్త్వా సంవ్యస్తం మయా" శిఖను, జంధ్యమును తెంచి నేను అన్నిబంధాలను వదలి సంన్యాసినైనాను అని మూడుసార్లు చెప్పాలి. అటుతరువాత ఆ వ్యక్తి సన్యాసిగా గుర్తించబడుతాడు.

### సన్యాసనియమాలు

ఇంతవరకూ జనకుడు కోరగా యాజ్ఞవల్క్యుడు కొన్ని సంన్యాసలక్షణాలను చెప్పాడు. ఇప్పుడు అత్రిమహర్షి అడుగగా మరికొన్ని విషయాలను వివరిస్తున్నాడు. యజ్ఞోపవీతాన్ని తీసివేయాలని సన్యాసనియమాలలో ఒకదాన్ని చెప్పారుకదా. యజ్ఞోపవీతం లేకపోతే బ్రాహ్మణ్యం ఉండదు కదా అన్న అత్రి ఋషియొక్క ప్రశ్నకు ఇలా సమాధానం చెబుతాడు యాజ్ఞవల్క్యుడు. ఎవరైతే సర్వసంగపరిత్యాగం చేసి సన్యసిస్తారో, శరీరాన్ని సత్యమనికాక ఆత్మ సత్యమని తెలుసుకుంటారో, వారికి ఓంకారమే యజ్ఞోపవీతం. వారు రంగురంగుల బట్టలు కట్టరు. గుండుతో భిక్షను తప్ప మరేమీ తీసుకోరు. శుచిగా ఉంటారు. వారికి ద్రోహచింతన ఉండదు. ప్రాణాన్ని నిలుపుకోవడానికి ఎంత భోజనం అవసరమో అంతమాత్రమే భుజిస్తారు. వారుండే ప్రదేశం రహస్యంగా ఉండాలి. ఇళ్ళల్లో నివాసముండరు. దేవాలయాలలో, గడ్డితో నిర్మించిన పర్ణశాలల్లో, కొండగుహల్లో, సొరంగాల్లోనో నివాసముందురు. సన్యాసులకు శుభాశుభకర్మలతో సంబంధం ఉండదు. చివరివరకూ అటువంటివారిని పరమహంస అంటారు. దిగంబరిగా మారి భార్యాపుత్రులపై ఎటువంటి అభిలాషా లేకుండా, వారివిషయాల్లో లక్ష్యం కానీ అలక్ష్యం కానీ లేకుండా ఉండాలి. అటువంటివారిని

పరివ్రాట్ అంటారు. ధర్మానికి సమానమైన సన్యాసరూపాన్ని ధరించినవాడు ఎదురుపడినప్పుడు ఆ సన్యాసికి నమస్కారించాలి తప్ప వేరేవరికి నమస్కరించకూడదు. ఇటువంటి యత్యాశ్రమనియమాలను చెప్పి తదుపరి లోకసత్యాలను తెలియజేస్తాడు మహర్షి. మనుషులు ఆశపడేది స్త్రీసుఖానికి, సంతానం కోసం. వాటిలో ఉండే అసలు తత్వాన్ని శ్లోకరూపంలో విశదీకరిస్తాడు. యే స్త్రీయొక్క అందాలకోసం అఱ్రులు చాస్తావో, ఆ అందాలు శ్మశానంలో చితిలో కాలీకాలక అగ్నిలో వేసిన పిండంలా కుక్కలచే ఆస్వాదించబడుతుంది. కొడుకులు పుట్టలేదే అని చింతించేవారు ఆ కొడుకులు పుట్టాక చివరిదాకా వారిచేత పీడింపబడతారు. పుట్టినవారికి గ్రహరోగాలు, చదువు చెప్పి యోగ్యుడిని చేద్దామంటే అబ్బని చదువులు, ఒకవేళ చదువు అబ్బితే వివాహం కాకపోవడం మొదలైన జీవిత నగ్నసత్యాలను చెప్పి అటువంటి సంసారాన్ని విడిచిపెట్టి బ్రహ్మయందు మనస్సును ఉంచడమే సన్యాసము అంటూ ముగిస్తాడు తన ఉపదేశాన్ని యాజ్ఞవల్క్యుడు.

స్వస్తి

# యాజ్ఞవల్క్యోపనిషత్

శ్లో. సంన్యాసజ్ఞానసంపన్నా యాంతి యద్వైష్ణవం పదమ్ ।
తద్వై పదం బ్రహ్మతత్త్వం రామచంద్రపదం భజే ॥

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ యాజ్ఞవల్క్యోపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం**

అథ జనకో హ వైదేహో యాజ్ఞవల్క్యముపసమేత్యోవాచ భగవన్సంన్యాసమనుబ్రూహీతి కథం సంన్యాసలక్షణమ్ । స హోవాచ యాజ్ఞవల్క్యో బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్ । గృహాద్వనీ భూత్వా ప్రవ్రజేత్ । యది వేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేద్గృహాద్వా వనాద్వా । అథ పునర్వ్రతీ వాఽవ్రతీ వా స్నాతకో వాఽస్నాతకో వా ఉత్సన్నాగ్నిరనగ్నికోవా యదహరేవ విరజేత్తదహరేవ ప్రవ్రజేత్ । తదేకే ప్రాజాపత్యామేవేష్టిం కుర్వంతి । అథ వా న కుర్యాదాగ్నేయ్యామేవ కుర్యాత్ । అగ్నిర్హి ప్రాణః । ప్రాణమేవైతయా కరోతి । త్రైధాతవీయామేవ కుర్యాత్ । ఏతయైవ త్రయో ధాతవో యదుత సత్వం రజస్తమ ఇతి అయం తే యోనిర్ఋత్విజో యతో జాతో అరోచథాః । తం జానన్నగ్నఆరోహాథానో వర్ధయా రయిమిత్యనేన మంత్రేణాగ్నిమాజిఘ్రేత్ । ఏష వా అగ్నేర్యోనిర్యః ప్రాణం గచ్ఛ స్వాం యోనిం గచ్ఛ స్వాహేత్యేవమేవైతదాగ్రామాదగ్ని మాహృత్య పూర్వవదగ్నిమాజిఘ్రేత్

యదగ్నిం న విందేదప్సు జుహుయాదాపో వై సర్వా దేవతాః
సర్వాభ్యో దేవతాభ్యో జుహోమి స్వాహేతి సాజ్యం హవిరనామయం ।
మోక్షమంత్రస్త్రయ్యేవం వేద తద్బ్రహ్మ తదుపాసితవ్యమ్ । శిఖాం
యజ్ఞోపవీతం ఛిత్త్వా సంన్యస్తం మయేతి త్రివారముచ్చరేత్ ।
ఏవమేవైతద్భగవన్నితి వై యాజ్ఞవల్క్యః ॥ ॥ 1 ॥

అథ హైనమత్రిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం యజ్ఞోపవీతీ కథం బ్రాహ్మణ ఇతి ।
స హోవాచ యాజ్ఞవల్క్య ఇదం ప్రణవమేవాస్య తద్యజ్ఞోపవీతం
య ఆత్మా । పాశ్యాచమ్యాయం విధిరథ వా పరివ్రాడ్వివర్ణవాసా
ముండోఽపరిగ్రహః శుచిరద్రోహీ భైక్షమాణో బ్రహ్మ భూయాయ భవతి ।
ఏష పంథాః పరివ్రాజకానాం వీరాధ్వని వాఽనాశకే వాపాం ప్రవేశే
వాగ్నిప్రవేశే వా మహాప్రస్థానే వా । ఏష పంథా బ్రహ్మణా
హానువిత్తస్తేనేతి స సంన్యాసీ బ్రహ్మవిదితి । ఏవమేవైష భగవన్నితి
వై యాజ్ఞవల్క్య । తత్ర పరమహంసా నామ సంవర్తకారుణిశ్వేతకేతు
దూర్వాసఋభునిదాఘదత్తాత్రేయశుకవామదేవహారీతక
ప్రభృతయోఽవ్యక్తలింగాఽవ్యక్తాచారా అనున్మత్తా ఉన్మత్తవదాచరంతః
పరస్త్రీపురపరాఙ్ముఖాస్త్రిదండం, కమండలుం, భుక్తపాత్రం, జలపవిత్రం,
శిఖాం, యజ్ఞోపవీతం బహిరంతశ్చేత్యేతత్సర్వం భూస్స్వాహేత్యప్సు
పరిత్యజ్యాత్మానమన్విచ్ఛేత్ । యథా జాతరూపధరా నిర్ద్వంద్వా
నిష్పరిగ్రహాస్తత్త్వబ్రహ్మమార్గే సమ్యక్సంపన్నా శ్శుద్ధమానసాః
ప్రాణసంధారణార్థం యథోక్తకాలే విముక్తో భైక్షమాచరన్నుదరపాత్రేణ
లాభాలాభౌ సమౌ భూత్వా, కరపాత్రేణ వా కమండలూదకపో
భైక్షమాచరన్నుదరమాత్రసంగ్రహః పాత్రాంతరశూన్యో
జలస్థలకమండలురబాధకరహస్యస్థలనికేతనో లాభాలాభౌ సమౌ భూత్వా

శూన్యాగారదేవగృహతృణకూటవల్మీకవృక్షమూలకులాలశాలా
అగ్నిహోత్రశాలానదీపులినగిరికుహరకోటరకందరనిర్ఝరస్థండిలేష్వనికేత
నివాస్యప్రయత్నశ్శుభాశుభకర్మనిర్మూలనపరః సంన్యాసేన
దేహత్యాగం కరోతి స పరమహంసో నామేతి । ఆశాంబరో న
నమస్కారో న దారపుత్రాభిలాషీ లక్ష్యాలక్ష్యనిర్వర్తకః
పరివ్రాట్ పరమేశ్వరో భవతి ।

అత్రైతే శ్లోకా భవంతి ।

యో భవేత్పూర్వసంన్యాసీ తుల్యో వై ధర్మతో యది ।
తస్మై ప్రణామః కర్తవ్యో నేతరాయ కదాచన ॥ ॥ 1 ॥

ప్రమాదినో బహిశ్చిత్తాః పిశునాః కలహోత్సుకాః ।
సంన్యాసినోఽపి దృశ్యంతే దేవసందూషితాశయాః ॥ ॥ 2 ॥

నామాదిభ్యః పరే భూమ్ని స్వారాజ్యే చేత్స్థితోఽద్వయే ।
ప్రణమేత్కం తదాత్మజ్ఞో న కార్యం కర్మణా తదా ॥ ॥ 3 ॥

ఈశ్వరో జీవకలయా ప్రవిష్టో భగవానితి ।
ప్రణమేద్దండవద్భూమావశ్వచండాలగోఖరమ్ ॥ ॥ 4 ॥

మాంసపాంచాలికాయాస్తు యంత్రలోకేఽఙ్గపంజరే ।
స్నాయ్వస్థిగ్రంథిశాలిన్యః స్త్రియః కిమివ శోభనమ్ ॥ ॥ 5 ॥

త్వఙ్మాంసరక్తబాష్పాంబు పృథక్కృత్వా విలోచనే ।
సమాలోకయ రమ్యం చేత్కిం ముధా పరిముహ్యసి ॥ ॥ 6 ॥

మేరుశృంగతటోల్లాసి గంగాజలరయోపమా ।
దృష్టా యస్మిన్మునే ముక్తాహారస్యోల్లాసశాలితా ॥ ॥ 7 ॥

శ్మశానేషు దిగంతేషు స ఏవ లలనాస్తనః ।
శ్వభిరాస్వాద్యతే కాలే లఘుపిండ ఇవాంధసః ॥ ॥ 8 ॥

కేశకజ్జలధారిణ్యో దుస్స్పర్శా లోచనప్రియాః ।
దుష్కృతాగ్నిశిఖా నార్యో దహంతి తృణవన్నరం । ॥। 9 ॥

జ్వలినా అతిదూరేఽపి సరసా అపి నీరసాః ।
స్త్రియో హి నరకాగ్నీనామింధనం చారు దారుణం ॥ ॥ 10 ॥

కామనామ్నా కిరాతేన వికీర్ణా ముగ్ధచేతసః ।
నార్యో నరవిహంగానామంగబంధనవాగురాః ॥ ॥ 11 ॥

జన్మపల్వలమత్స్యానాం చిత్తకర్దమచారిణామ్ ।
పుంసాం దుర్వాసనారజ్జుర్నారీబడిశపిండికా ॥ ॥ 12 ॥

సర్వేషాం దోషరత్నానాం సుసముద్గికయానయా ।
దుఃఖశృంఖలయా నిత్యమలమస్తు మమ స్త్రియా ॥ ॥ 13 ॥

యస్య స్త్రీ తస్య భోగేచ్ఛా నిస్త్రీకస్య క్వ భోగభూః ।
స్త్రియం త్యక్త్వా జగత్త్యక్తం జగత్త్యక్త్వా సుఖీ భవేత్ ॥ ॥ 14 ॥

అలభ్యమానస్తనయః పితరౌ క్లేశయేచ్చిరం ।
లబ్ధో హి గర్భపాతేన ప్రసవేన చ బాధతే ॥ ॥ 15 ॥

జాతస్య గ్రహరోగాది కుమారస్య చ ధూర్తతా ।
ఉపనీతేఽప్యవిద్యత్వమనుద్వాహశ్చ పండితే ॥ ॥ 16 ॥

యూనశ్చ పరదారాది దారిద్ర్యం చ కుటుంబినః ।
పుత్రదుఃఖస్య నాస్త్యంతో ధనీ చేన్మ్రియతే తదా ॥ ॥ 17 ॥

న పాణిపాదచపలో న నేత్రచపలో యతిః ।
న చ వాక్చపలశ్చైవ బ్రహ్మభూతో జితేంద్రియః ॥ ॥ 18 ॥

రిపౌ బద్ధే స్వదేహే చ సమైకాత్మ్యం ప్రపశ్యతః ।
వివేకినః కుతః కోపః స్వదేహావయవేష్వివ ॥ ॥ 19 ॥

అపకారిణి కోపశ్చేత్కోపే కోపః కథం న తే ।
ధర్మార్థకామమోక్షాణాం ప్రసహ్య పరిపంథిని ॥ ॥ 20 ॥

నమోఽస్తు మమ కోపాయ స్వాశ్రయజ్వాలినే భృశమ్ ।
కోపస్య మమ వైరాగ్యదాయినే దోషబోధినే ॥ ॥ 21 ॥

యత్ర సుప్తా జనా నిత్యం ప్రబుద్ధస్తత్ర సంయమీ ।
ప్రబుద్ధా యత్ర తే విద్వాన్సుషుప్తిం యాతి యోగిరాట్ ॥ ॥ 22 ॥

చిదిహాస్తీతి చిన్మాత్రమిదం చిన్మయమేవ చ ।
చిత్త్వం చిదహమేతే చ లోకాశ్చిదితి భావయ ॥ ॥ 23 ॥

యతీనాం తదుపాదేయం పారహంస్యం పరం పదమ్ ।
నాతః పరతరం కించిద్విద్యతే మునిపుంగవ ॥ ॥ 24 ॥

**ఇత్యుపనిషత్**

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి యాజ్ఞవల్క్యోపనిషత్సమాప్తః**